# కస్తూరి రంగరంగా

ఈ పాట మా అమ్మమ్మగారు కాశీభట్ల కమలమ్మ గారు చాటలో బియ్యం ఏరుకునేటప్పుడు పాడేవారు. ఎంతో మధురంగా ఉండేది ఆ పాట వింటుంటే. ఆవిడ జ్ఞాపకాలను చాలా పదిలంగా దాచుకున్నాను అని చెప్పటానికి ఈ పాట ఒక చిన్న ఉదాహరణ మాత్రమే.

కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!

నినుబాసి ఎటులు నే మరచుందురా
కంసుణ్ణి సంహరింప
కృష్ణావతారుడై జన్మించె
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!

ఎదురుగాళ్ళను పుట్టెను ఆ బాలు
డేడుగురు దాదులను చంపెనపుడు
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

వసుదేవ పుత్రుడమ్మ ఈ బిడ్డ
వైకుంఠవాసుడమ్మ ఈ బిడ్డ
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!

నవనీత చోరుడమ్మ ఈ బిడ్డ
నందగోపాలుడమ్మ ఈ బిడ్డ
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!

సకలజన పోషకుడమ్మ ఈ బిడ్డ
సన్మార్గ గురుడమ్మ ఈ బిడ్డ
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!

సకలజన రక్షకుడమ్మ ఈ బిడ్డ
ఆర్తజన పోషకుడమ్మ ఈ బిడ్డ
కస్తూరి రంగరంగా నాయన్న
కావేటి రంగరంగా
శ్రీరంగ రంగరంగా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com